క్లుప్తంగా

14న భారీ బైక్ ర్యాలీ

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు ఈనెల 14న నిర్వహించే భారీ బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు కోరారు. ఉదయం 8గంటలనుంచి ర్యాలీ ప్రారంభించి మధ్యాహ్నం 1గంటకు ముగిసేలా చూడాలని వాసుబాబు కోరారు. ఉదయం మెయ్యేరులో అల్పాహారం, మధ్యాహ్నం రామచంద్రపురంవద్ద భోజన ఏర్పాట్లు చేస్తామని వాసుబాబు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి బైక్ ర్యాలీలో కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో పాల్గొనేలా చూడాలన్నారు. ఈ ర్యాలీ మెయ్యేరు, పిప్పర, అర్దవరం, గణపవరం, నిడమర్రు, రాచూరు, నారాయణపురం, చేబ్రోలు, గొల్లగూడెం మీదుగా సాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గణపవరం ఎంపీపీ అర్దవరం రాము, పార్టీ అధ్యక్షుడు దండు రాము, నిడమర్రు మండలం నాయకులు కోడే కాశీ, సంకు సత్యకుమార్, ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ముఖ్య నాయకులు పాత్తూరి శ్రీనివాస రాజు, అడపా శ్రీను, బళ్ల త్రిమూర్తులు, పుప్పాల గోపి, పుప్పాల చిన్నబాబు, మల్లారెడ్డి శేష గిరిరావు, పెనుగొండ బాలకృష్ణ, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

మేధ దక్షిణా మూర్తి ఆలయంలో పూజలు

దెందులూరు: చల్లచింతలపూడిలోని మేధ దక్షిణా మూర్తి ఆలయంలో వార్షికోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయ అర్చకులు స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో విశేషాలంకరణ చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ప్రదక్షిణ, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

స్వచ్ఛభారత్ బృందం పర్యటన

గణపవరం: స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్వచ్ఛభారత్ నేషనల్ వాష్ ఎక్స్‌పర్ట్స్ బాలమురళి, ప్రకాష్ అన్నారు. సోమవారం గణపవరం మండలం సరిపల్లెలో పర్యటించి, పారిశుద్ధ్య నిర్వహణ తీరు, మంచినీటి చెర్వు, నీటి క్లోరినేషన్, నీటి శుద్ధిని పరిశీలించారు. చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించి తడి, పొడి చెత్త సేకరణ తీరు పరిశీలించారు. సర్పంచ్ చనుమూరి లక్ష్మి భవాని, పంచాయతీ కార్యదర్శి దైబాల ఆంజనేయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

గణపవరం: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తాడేపల్లిగూడెం యూనిట్ మలేరియా అధికారి వై.వి లక్ష్మణరావు అన్నారు. సోమవారం గణపవరం మండలం సరిపల్లె, గణపవరం -3 సచివాలయాల పరిధిలో కీటక జనిత వ్యాధులు, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి దోమ వ్యాప్తి గురించి మహిళలకు వివరించారు. నీళ్ల వాడకం ప్రదేశాలలోనూ, నీటి తొట్టెలలోను, మురుగుకాల్వలపైనా దోమల లార్వా చూపించి లార్వా నిర్మూలనకు తీసుకోవాలసిన చర్యలు వివరించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు.

ఎలక్టోరల్ బాండ్ల వివరాలు ఎస్‌బీఐ వెల్లడించాలి

గణపవరం: సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఎస్‌బీఐ బ్యాంకు ఎలక్టోరల్ బాండ్లు వివారలు వెల్లడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ అన్నారు. సోమవారం గణపవరం మండలం పిప్పరలో ఎస్‌బీఐ ఎదురుగా సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 2018లో ఎన్నికల పేరుతో రాజకీయ పార్టీలకు విరాళాలు సేకరించడానికి ఎలక్టోరల్ బాండ్ పద్ధతి పెట్టిందన్నారు. ఈ బాండ్లు దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఎస్‌బీఐ శాఖల్లోనే అందుబాటులో ఉంచారని తెలిపారు. ఈ బాండ్ల ప్రకారం రాజకీయ పార్టీలు తీసుకునే డబ్బులకు ఐటీ వంటి సంస్థలకు కూడా ఎటువంటి లెక్కలు చెప్పనవసరం లేదన్నారు. ఎస్‌బీఐ ఎన్నికల బాండ్లను ఎన్నికల కమిషన్‌కే అప్పగించాలని ఆదేశించినా కేంద్రం ఇంతవరకూ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈసందర్భంగా వారు ఎస్‌బీఐ బీఎంకు వినతిపత్రం అందచేశారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా జగనన్న పాలన

- జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ
- ప్రభుత్వానికి అక్కాచెల్లెమ్మలు అండగా నిలవాలి
- చేయూత సభలో ఎమ్మెల్యే వాసుబాబు



భీమడోలు: గుండుగొలను సభలో మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

భీమడోలు: మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. గుండుగొలనులో వైఎస్సార్ చేయూత 4వ విడత సంబరాల కార్యక్రమం సోమవారం సర్పంచ్ కూర్మా లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు.జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సంబరాల్లో పాల్గొన్నారు. ఒకొక్క మహిళ కుటుంబానికి రూ.75వేల లబ్ధిని అందించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి లబ్ధిదారులంతా క్షీరాభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే వాసుబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ జగనన్న ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ప్రభుత్వానికి అక్కాచెల్లెమ్మలు అండగా నిలవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో రెండు బటన్లు నొక్కి వైఎస్సార్ సీపీని అఖండ మోజార్టీతో గెలిపించాలని కోరారు. మండల వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కాచెల్లెమ్మలు 3,789 మందికి రూ.7,10,43,750 మెగా చెక్కును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గ పరిశీలకులు మామిళ్లపల్లి జయప్రకాష్, జిల్లా బీసీ సెల్



ఉంగుటూరు: గోపినాథపట్నంలో చేయూత చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువూరి సత్యనారాయణరాజు, సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, ఎంపీడీవో టి.స్వర్ణలత, డీపీఎం అనిత, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, జిల్లా నాయకులు వగ్వాల అచ్యుతరామారావు, ఎంపీటీసీలు సత్తా నాగిని, నాగనబోయిన వెంకటేశ్వరమ్మ, తోటకూర రామలింగరాజు, సర్పంచులు వెజ్జు బాలాజీ, దండు శ్రీనివాస్ వర్మ, నాయకులు దాట్ల సుబ్బరాజు, వేములమంద రామరాజు పాల్గొన్నారు.

రెండు బటన్లు నొక్కి జగన్ ప్రభుత్వాన్ని బలపరచండి

ఉంగుటూరు: మడమ తిప్పకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్‌కు మహిళలంతా అండగా నిలవాలని, రానున్న ఎన్నికలలో రెండు బటన్లు నొక్కి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని బలపరచాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సోమవారం ఉంగుటూరు మండలం గోపినాథపట్నం కొట్టు వెంకటేశ్వరరావు సత్యవతి కల్యాణ మండపంలో చేయూత లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ సభ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవస్థలో వచ్చిన మార్పులు, పాలనలో మార్పులు పరిశీలించాలని ప్రజలను కోరారు. ఉంగుటూరు మండలంలో చేయూత పథకం ద్వారా మహిళలకు రూ.33.49 కోట్లు అందజేసినట్టు వెల్లడించారు. రూ.436 కోట్లు డీబీటీ విధానంలో ప్రజలకు పంపిణీ చేశారని వివరించారు. సభకు సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి అధ్యక్షత వహించారు. సభలో మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీడీవో శర్మ, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, పంచాయతీరాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, సచివాలయాల పార్టీ కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, నాయకులు బళ్ళ త్రిమూర్తులు, దళిత విభాగం అధ్యక్షుడు గంటా లక్ష్మణరావు, ఏపీవో పద్మావతి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. సభలో 4,735 మందికి చెందిన రూ.8.88 కోట్ల నగదు చెక్కును వాసుబాబు మహిళలకు అందజేశారు.

మహిళలు స్ఫూర్తి ప్రదాతలు



మహిళ సర్పంచ్‌లకు చీరలు అందిస్తున్న దృశ్యం

ఏలూరు రూరల్: మహిళలు స్ఫూర్తి ప్రదాతలని ఏలూరు రూరల్ ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు కొనియాడారు. మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఏలూరులో మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు అనేక రంగాల్లో అద్భుత ప్రతిభ చాటుతున్నారని గుర్తు చేసారు. పెదపాడు, దెందులూరు ఎంపీపీ, జెడ్పీటీసీ రత్నకుమారి, లీలా నవకాంతం మాట్లాడుతూ నేడు మహిళలు ప్రజాప్రతినిధులుగా సైతం విజయవంతంగా రాణిస్తున్నారని కొనియాడారు. ప్రోత్సాహం అందిస్తే మహిళలు సమాజంలో అనేక మార్పులకు శ్రీకారం చుడతారని ఎంపీడీఓ ప్రణవి, కార్యదర్శులు సుమలత, లావణ్య అన్నారు. అనంతరం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయంతో పాటు ఏఎస్ఎం, వ్యవసాయ, వెటర్నరీ, ఫిషరీష్, మండల పరిషత్, ఎంఎస్ఆర్‌ఈజీఎస్ విభాగాల్లో పని చేస్తున్న సుమారు 135 మంది మహిళా ఉద్యోగులకు చీరలు అందజేసారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రభావతి, ఎంఏఓ జీవనసంధ్య, మండల ఏఓ వై సుజాత, ఈఓపీఆర్డీ వై సరళకుమారి, ఏపీఓ కిషోర్, ఎంఈఓ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం



ఉంగుటూరు: నారాయణపురంలో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు మరడ మంగరావు, కార్యకర్తలు

ఉంగుటూరు: రాబోయే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సీఎం జగన్‌ను బలపర్చాలని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు అన్నారు. ప్రభుత్వం చేసిన పథకాలను మంగరావుతోపాటు పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. సోమవారం నారాయణపురం, కై కరంలో వారు ప్రచారం నిర్వహించారు. నారాయణపురంలో మరడ మంగరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ రమావతి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పైడి అరుణకుమార్, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, అరివెల్లి మహాలక్ష్మి, ఆర్‌బీకే చైర్మన్లు ఎం.శ్రీధర్, బొబ్బొలి శ్రీను, సచివాలయ కన్వీనర్లు సీపాని బాలు, పెంటారామకృష్ణ, నాయకుడు ఎస్.గంగాధర్ పాల్గొన్నారు. కైకరంలో పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి ఆధ్వర్యంలో బీసీ నాయకుడు కొరిపల్లి శ్రీను, ఉపసర్పంచి మట్టా మురళి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క శ్రీను, పార్టీ నాయకులు గంజి ప్రభాకరరావు, చిన్నం అనిల్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు పేడ్ల అప్పన్న, పంతులు వెంకన్న పాల్గొన్నారు.

లబ్ధిదారులంతా మద్దతుగా నిలవాలి

గణపవరం: ఐదేళ్ల జగన్ పాలనలో ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన వారంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని గణపవరం మండలం వెంకట్రాజపురం సర్పంచ్ మల్లంపల్లి సురేష్, వైఎస్సార్ సిపి నాయకులు అన్నారు. సోమవారం గ్రామంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ప్రచారం చేసి బ్రోచర్‌ను అందజేశారు.

పథకాలపై విస్తృత ప్రచారం



గణపవరం: వెంకట్రాజపురంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు



నిడమర్రు: చానమిల్లిలో ఇంటింటా ప్రచారంలో వెజ్జు వెంకటేశ్వరరావు, నాయకులు

నిడమర్రు: మండలంలో పలు గ్రామాల్లో ముమ్మరంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేశారు. సోమవారం బువ్వనపల్లి, తోకలపల్లి, క్రొవ్విడి, అడవికొలను, పత్తేపురంలో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మాజీ ఎంపీపీ బేతు నాగభూషణం, పరిశీలకులు కూనపురాజు సందీప్, యువజన విభాగం అధ్యక్షుడు వేగేశ్న గోవిందరాజు, పార్టీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, గరికిపాటి సాయిరాం, రుద్రరాజు అప్పలరాజు, బలే నల్లకొండలు, సర్పంచ్‌లు కిలారీ రవి సత్యవతి రవిబాబు, గణసల కృష్ణకుమారి, నంద్యాల ప్రసాదు, ఎంపీటీసీ కొత్తల సింహాచలం, మత్రిపూడి రత్నకుమార్, బలే చినబాబు, తదితరులున్నారు.

పల్లె యువతకు వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలు వరం



బావాయిపాలెంలో వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: పల్లె ప్రాంతాల్లోని యువతకు, విద్యార్థులకు వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలు ఓ వరం అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బావాయిపాలెంలో రూ.21.1లక్షలతో నిర్మించిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించి మాట్లాడారు. ఉంగుటూరు నియోజకవర్గంలో రూ.2.36 కోట్లతో అవసరమైన గ్రామాల్లో 12 డిజిటల్ లైబ్రరీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు సొంత గ్రామానికి వచ్చినపుడు, వర్క్ ఫ్రం హోం చేసేవారు ఈ డిజిటల్ లైబ్రరీలోని ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చన్నారు. సిద్ధాపురంలో గడపగడపకు నిధులు రూ.5 లక్షలతో అభివృద్ధి చేసిన గ్రామ శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, వైసీపీ స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగశేషు, సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్‌లు ముత్యాల పద్మావతి బాలాజీ, పుప్పాల మెహర్‌కుమార్, ఎంపీటీసీ ముత్యాల సుబ్బలక్ష్మి రామసుబ్బారావు, పార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బయ్య, సిరిపారపు శ్రీను, నీటి సంఘం అధ్యక్షుడు నిమ్మల బుజ్జి పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

భీమడోలు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గుండుగొలను నుంచి కోరుకల్లు వరకు గల ఆర్అండ్‌బీ రహదారిని రూ.2 కోట్లతో అభివృద్ధి చేసే పనులకు సోమవారం ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గుండుగొలను నుంచి కొరుకల్లు గ్రామానికి 3.6 కిలోమీటర్ల 12 అడుగుల విశాలమైన రహదారిని నిర్మించడంతో ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నెరవేరుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు మామిళ్లపల్లి జయప్రకాష్, ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువూరి సత్యనారాయణరాజు, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, ఎంపీటీసీ తోటకూర రామలింగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి శ్రీనివాసరావు, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, ఆర్ అండ్ బీ ఏఈ జే.భాస్కరరావు, నాయకులు దాట్ల సుబ్బరాజు, వేములమంద రామరాజు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు వగ్వాల అచ్యుతరామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల కృషి మరువలేం



అధికారులు, ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: దెందులూరు నియోజకవర్గంలో రూ.1,590 కోట్ల నిధులు సంక్షేమ పథకాలకు, రూ.1,492 కోట్లు అభివృద్ధి పనులు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. నియోజకవర్గ స్థాయి ఉద్యోగుల సమావేశం పెదపాడు మండలంలోని క్రాంతి కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులనుద్దేశి ఆయన ప్రసంగించారు. రూ.3వేల కోట్లు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వ ఉద్యోగుల కృషి ఫలితంగానే సక్రమంగా అమలు చేయగలిగామని చెప్పారు. రూ.346 కోట్లలో రహదారులను అభివృద్ధి చేశామన్నారు. దెందులూరు నియోజకవర్గానికి 1000 మందికి ఉద్యోగ అవకాశాలు కలిగించే ప్రాజెక్టు త్వరలో రానుందని చెప్పారు. గతంలో నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్య ఉండేదని, వైఎస్సార్ సీపీ పాలనలో ఎక్కడా ఎలాంటి గొడవలు లేవన్నారు. రూ.130 కోట్లతో 132 కేవీ సబ్ స్టేషన్‌ను కొప్పాకలో నిర్మించినట్టు తెలిపారు. 175 కాలనీల్లో రూ.451కోట్లతో నియోజకవర్గంలో ఇళ్లు నిర్మించామన్నారు. ఉపాధ్యాయుల కృషితో నాడు–నేడు పథకంలో రూ.46 కోట్లతో పాఠశాలలను అభివృద్ధి చేశామని గుర్తు చేసారు. 45వేల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించామన్నారు. కరోనా కష్టకాలంలో ఉద్యోగులు విశేష సేవలందించారని అన్నారు. ఉద్యోగుల సేవలను ఎన్నడూ మరువలేమన్నారు. దెందులూరు నియోజకవర్గంలో పెదపాడు మినహా ఎక్కడా జూనియర్ కళాశాలలు లేవని ప్రస్తుత పాలనలో మరో 5 జూనియర్ కళాశాలలను తీసుకువచ్చామన్నారు. ఇటీవల నియోజకవర్గంలో ఆరోగ్య శాఖలో రెగ్యులర్ అయిన హెల్త్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు రాంబాబు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ అబ్బయ్య చౌదరి చేసిన సేవలను కొనియాడారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేయాలని హౌసింగ్ పీడీ రవికుమార్, డిప్యూటీ సీఈఓ ఎస్ నిర్మల జ్యోతి, డీఎల్‌డీఓ ఏబీపీపీ లక్ష్మి, డీఎస్‌పీ లక్ష్మయ్య, రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ రావు, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు. బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పథకాల అమలు

- ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి
- దెందులూరులో బీటీ రోడ్డు ప్రారంభం
- పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్



దెందులూరులో రూ.70 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఎమ్మెల్యే కొఠారు, ఎంపీ అభ్యర్థి సునీల్

దెందులూరు: మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతోపాటు అనేక పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. దెందులూరులో రూ.70 లక్షల జెడ్పీ నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును సోమవరం జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అధ్యక్షతన ఏలూరు ఇంద్రవనంలో వైఎస్సార్ చేయూత లబ్ధిదారుల బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా కొఠారు అబ్బయ్యచౌదరిని, ఎంపీగా కారుమూరి తనయుడు సునీల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంలో 19 వేలకు పైగా ఇళ్ల పట్టాలు ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతిల్లు, ఇంటి రుణం మంజూరు చేస్తామన్నారు. మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి ఘన విజయం అందించాలని కోరారు. ముందుగా మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు వారికి ఘన స్వాగతం పలికారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు నివాసం నుంచి ర్యాలీగా ఇంద్రవనంలోనికి వచ్చిన ముగ్గురు ప్రజాప్రతినిధులపై మహిళలు పూలవర్షం కురిపించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను, లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీలు తాళ్ళూరి నాగరాజు, తోట విజయకుమారి, కోఆప్షన్ ఆనంద్, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఎం.సూర్యనారాయణరాజు, మండలి కొండలరావు, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, వైస్ చైర్మన్ కాటి సుధాకర్, ఏలూరు మండల పార్టీ అధ్యక్షుడు తేరా ఆనంద్, పార్టీ సీనియర్ నాయకులు ఊదరగొండ చంద్రమౌళి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు, గొల్ల కిరణ్, గొల్ల వీరాస్వామి, కిషోర్, నియోజకవర్గంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, వైఎస్సార్‌సీపీ అన్ని విభాగాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తుడికి పాము కాటు

ద్వారకాతిరుమల: శ్రీవారి దర్శనార్థం క్షేత్రానికి వచ్చిన ఒక భక్తుడు స్వామి వారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో పాము కాటుకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే గణపవరం మండలం బొమ్మిడి గ్రామానికి చెందిన పరింకల ఏసు శ్రీవారి దర్శనార్థం సోమవారం ఆలయానికి విచ్చేశారు. దర్శనం అనంతరం స్వగ్రామానికి వెళ్లే క్రమంలో నడుచుకుంటూ గరుడాళ్వార్ సెంటర్‌కి వెళ్లుతున్నాడు. ఘటనా స్థలం అయిన కొండ మీద టోల్‌గేట్ వద్దకు వచ్చేసరికి ఒక పాము అతడిని కాటు వేసింది. దీంతో అక్కడ ఉన్నవారు వెంటనే ఏసును స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అతడిని ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఎస్సై పేరిట లేఖ.. దెందులూరులో కలకలం

- టీడీపీ సాధికారమిత్ర పాత్రపై పోలీసుల విచారణ

దెందులూరు: దెందులూరు ఎస్సై కే.స్వామి రాసినట్లుగా విడుదలైన లేఖ స్థానికంగా కలకలం రేపుతోంది. ఆ లేఖలోని సారాంశం ప్రకారం ఈ నెల 5న గొట్టాపు సాయికృష్ణ అనే వ్యక్తిపై తప్పుడు కేసులు పెట్టి, శారీరకంగా, మానసికంగా బ్లాక్ బెయిల్ చేసినందుకు పర్వతనేని నరేంద్ర, పరసా సతీష్, మంగలి బాజీ, చోడవరపు వెంకటలక్ష్మి, పర్వతనేని కనకరాజును ముద్దాయిలుగా పరిగణించి వారికి ఎస్సై రూ. 50 వేలు జరిమానా విధించారని ఆలేఖలో ఉంది. గొట్టాపు సాయికృష్ణను నిర్దోషిగా పరిగణిస్తూ కేసు రద్దు చేసి ఆయనకు జరిగిన నష్టానికి డిపార్ట్‌మెంట్ తరపున క్షమాపణ కోరినట్టు ఉన్న ఈ సమాచారంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ లెటర్ ప్యాడ్ దిగువ దెందులూరు ఎస్సై కే.స్వామి సంతకం, రైటర్ సంతకంతో విడుదలైన లేఖ కలకలం రేపుతోంది. మలకచర్లకు చెందిన టీడీపీ సాధికారమిత్ర గొట్టాపు సాయికృష్ణ అదే గ్రామానికి చెందిన చోడవరపు వెంకటలక్ష్మికి చెందిన బ్యాంకు అకౌంట్ నుంచి రూ. 2.90 లక్షలు అనేక సార్లు డ్రా చేయడం బాధితురాలు తమను ఆశ్రయించడం, అనంతరం దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. ఈ లేఖపై వైఎస్సార్ సీపీ నాయకులు పర్వతనేని నరేంద్ర, పోతునూరు బాబ్జి, పర్వతనేని వెంకట కనకరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు జరిమానా విధించడం ఏమిటని ఈ విషయం వెంటనే దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని దెందులూరు ఎస్సైకు వారు విన్నవించారు. ఈ లేఖ విషయాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జిల్లా ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్తామని వారు చెప్పారు. ఆ లేఖ అంశం తనకు తెలియదని, దీనిపై విచారణ చేస్తామని ఎస్సై స్వామి అన్నారు.

నీలాద్రిపురం రహదారిలో ఆటో బోల్తా

ఉంగుటూరు: నీలాద్రిపురం రహదారిలో ఆదివారం రాత్రి ఆటో బోల్తా పడింది. ఉంగుటూరుకు చెందిన మహిళలు సింగరాజు పాలెంలో వంట పనులకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో పంట పొలాలు మధ్యలోంచి వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో 8మందికి స్వల్పగాయాలయ్యాయి. వీరందరూ 108 వాహనంలో తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా దెబ్బతిందని స్థానికులు తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.